సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం । 7 । జనవరి । 2025



రెడ్ క్రాస్ సొసైటీ సేవలు విస్తృతం

రెడ్ క్రాస్ సొసైటీ సేవలను విస్తృతం చేస్తున్నా మని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ తెలిపారు. 8లో



హుండీ ఆదాయం రూ.1.94 కోట్లు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి హుండీ ఆదాయం 28 రోజులకు రూ.1.94 కోట్లు వచ్చినట్లు ఈవో తెలిపారు.

నేటి నుంచి ప్రజాభిప్రాయ సేకరణ



ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మంగళ, బుధవారాల్లో ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ తెలిపారు. 8లో

న్యూస్‌రీల్

మారేడుమిల్లిలో టూరిజం చెక్‌పోస్టు



చెక్‌పోస్టును ప్రారంభించి అధికారులతో మాట్లాడుతున్న పీసీసీఎఫ్ చిరంజీవిచౌదరి

మారేడుమిల్లి: జిల్లాలో ఎకో టూరిజంను మరింతగా అభివృద్ధి చేసి, గిరిజనులను భాగస్వాములను చేస్తామని అటవీశాఖ పీసీసీఎఫ్ చిరంజీవి చౌదరి తెలిపారు. మారేడుమిల్లిలో ఏర్పాటు చేసిన పర్యాటక చెక్‌పోస్టును సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతానికి వచ్చిన పర్యాటకులు ప్లాస్టిక్ సామగ్రి, పాలిథిన్ కవర్లు వినియోగించరాదని తెలిపారు. పర్యాటకులు టోల్‌గేట్ రుసుం చెల్లించాలన్నారు. దీని ద్వారా వచ్చే ఆదాయంతో పర్యాటకాభివృద్ధికి మరింత కృషి చేసేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం సీసీఎఫ్ బి.ఎం.ఎస్.మూర్తి, డీఎఫ్‌వో రవీంద్రనాథ్‌రెడ్డి, రంపచోడవరం సబ్ డీఎఫ్‌వో పి.అనూష, మారేడుమిల్లి రేంజర్ ఎం.ఏడుకొండలు, సీబీఈటీ రేంజర్ దావీదు, ఎఫ్ఎస్‌వో పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాకు విశేష స్పందన



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ విజయభారతి

చింతపల్లి: స్థానిక డిగ్రీ కళాశాలలో జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది.సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.విజయభారతి ఆధ్వర్యంలో జరిగిన ఈ మేళాకు టాటా ఎలక్ట్రానిక్స్ తదితర పలు కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు.ఈ మేళాలో చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు తదితర మండలాల నుంచి వచ్చిన నిరుద్యోగులు పాల్గొన్నారు. 262 మందిని శిక్షణకు ఎంపిక చేశారు.శిక్షణ అనంతరం ఉద్యోగావకాశాలను కల్పించనున్నట్టు ఆయా సంస్థల ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎం.గంగరాజు,టి.సుధాకర్, ధనుంజయ్,వి.పి.ఎ. రాజు,ఎస్.శ్యాంకుమార్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస పాత్రుడు,లీలా పావని,సంతోషి,డాక్టర్ కెజియా పాల్గొన్నారు.

పురుషోత్తపట్నం రహదారి పరిశీలన



రహదారిని పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో అపూర్వ భరత్

ఎటపాక: మండలంలోని పురుషోత్తపట్నంలో సెయింట్‌ఆన్స్ స్కూల్ నుంచి కె.ఎస్.పురం వరకు గల రహదారిని చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భరత్ సోమవారం పరిశీలించారు. ఈపనులకు గత ప్రభుత్వ హయాంలో జెడ్పీటీసీ నిధుల నుంచి రూ.28 లక్షలు మంజూరయ్యాయి. పురుషోత్తపట్నం నుంచి ఎర్రబోరు మీదుగా రహదారి నిర్మాణానికి ఈ నిధులు సరిపోవని, అదనంగా నిధులు కేటాయించాలని ఇటీవల జెడ్పీటీసీ ఉబ్బా సుస్మిత.. పీవోను కోరారు. దీంతో స్పందించిన ఆయన రహదారిని పరిశీలించి, ఐటీడీఏ ఇంజినీరింగ్ అధికారులతో చర్చించారు. అంచనాలు తయారు చేయాలని ఆదేశించారు. గుండాల కాలనీ నుంచి కె.ఎస్.పురం వరకు మరో రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ,మాజీ ఎంపీపీలు ఉబ్బా సత్యం, గొంది బాలయ్య పీవోను కోరారు.

పునాది స్థాయిలోనే నాణ్యమైన విద్య



మాట్లాడుతున్న ఆర్జేడీ విజయ్ భాస్కర్

అరకులోయటౌన్: విద్యార్థులకు పునాది స్థాయిలోనే నాణ్యమైన విద్య అందించాలని, అప్పుడే వారు ప్రయోజకులవుతారని ఆర్జేడీ విజయ్ భాస్కర్ అన్నారు. స్థానికంగా ఓ హోటల్‌లో జరుగుతున్న ఎఫ్‌ఎల్‌ఎన్ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన సోమవారం సందర్శించి,శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడారు. శిక్షణ పొందిన వారంతా శ్రద్ధతో పిల్లలకు అర్థమయ్యేరీతిలో బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ అబ్జర్వర్ ఇస్మాయేల్, ఏఎంవో భాస్కరరావు, ఎంఈవోలు త్రినాథరావు, భారతిరత్నం,కోఆర్డినేటర్‌వెంకన్నపాల్గొన్నారు.

అమ్మ హుండీలో అమెరికా కరెన్సీ



సాక్షి,పాడేరు: ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం, కోరినకోర్కెలు తీర్చే కల్పవల్లి స్థానిక మోదకొండమ్మతల్లి ఆలయ హుండీ ఆదాయం లెక్కింపులో 12 యూఎస్ డాలర్లు లభించాయి. ఆలయ కమిటీ అధ్యక్షుడు,పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు అధ్యక్షతన ఆలయ కమిటీ,గ్రామపెద్దలు సోమవారం ఆలయంలో అమ్మవారి హుండీల ఆదాయాన్ని లెక్కించారు. యూఎస్ డాలర్లను ఎమ్మెల్యే చూపించారు. హుండీల ఆదాయం లెక్కింపు కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది.

నేడు తారుమారు సంత

జి.మాడుగుల: మండల కేంద్రం జి.మాడుగులలో వెంకటరాజు ఘాట్ వద్ద మాజీ ఎంపీ, దివంగత మత్స్యరాస మత్స్యరాజు వంశీయులు పంట పొలాల్లో మంగళవారం తారుమారు సంత (పండగ సంత)నిర్వహించనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండగను పురస్కరించుకుని ఈ సంతను నిర్వహించడం పూర్వీకుల నుంచి వస్తున్న ఆనవాయితీ. గ్రామ పెద్దలు, మాజీ ఎంపీపీ మత్స్యరాస వరహాలమ్మ,సన్యాసిరాజు, రామరాజు,నాగరాజు ఆధ్వర్యంలో సర్పంచ్ కిముడు రాంబాబు, సంత నిర్వహణ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు.



తారుమారు సంత నిర్వహణకు చేసిన ఏర్పాట్లు

ధర కుదేలు... రైతు దిగాలు

ఆరుగాలం శ్రమించి సాగు చేసిన గిరి రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపాయి. చేతికి అందిన కాస్త పంటను అమ్ముకుందామంటే మార్కెట్‌లో రోజురోజుకు ధరలు తగ్గిపోతున్నాయి. దళారులు సిండికేట్‌గా ఏర్పడి రేట్లను తగ్గించేస్తున్నారు. మరో వైపు జీసీసీ కూడా నామమాత్రపు ధరలను చెల్లిస్తోంది.



- చిరుధాన్యాలకు గిట్టుబాటు రేటు కరువు
- వలిసెలు, రాజ్‌మా పంటలకు అదే దుస్థితి
- అయోమయంలో రైతులు
- ధరలు తగ్గించేస్తున్న దళారులు
- జీసీసీదీ అదేబాట
- పట్టించుకోని ప్రభుత్వం

సాక్షి,పాడేరు:

అష్టకష్టాలు పడి **పంట పండించారు.. చివరకు** అమ్ముకోవడానికి **రైతులు అవే కష్టాలు** పడుతున్నారు. దిగుబడితో పాటు ధర కూడా తగ్గిపోవడంతో అన్నదాతలు దిగులు చెందుతున్నారు. గిరిజన రైతులు సాగుచేసిన వాణిజ్య,చిరుధాన్యాల పంటల దిగుబడులు భారీగా తగ్గాయి. సంక్రాంతి పండగకు ఆదాయాన్నిచ్చే రాజ్‌మా పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. గిరిజన వ్యవసాయ ఉత్పత్తులకు ఈ ఏడాది మంచి డిమాండ్ ఉన్నప్పటికీ ధరలు పెరగకపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. వ్యవసాయాన్ని పండగ చేస్తామని, రైతుకు అండగా ఉంటామన్న కూటమి నాయకులు ఇప్పుడు పట్టించు**కోవడం మానేశారు.** దీంతో అన్నదాతలు అలో **లక్ష్మణా అంటు**న్నారు. పంటల దిగుబడి **తగ్గినప్పటికీ** మన్యంలోని వారపుసంతల్లో గ**త రెం**డు వారాల నుంచి వ్యాపార **లావా**దేవీలు జరుగుతున్నాయి. **కాస్తా** కూస్తో పండిన చిరుధాన్యాలు,రాజ్‌మా వంటి పంటలను రైతులు వారపుసంతల్లో విక్రయిస్తున్నారు.



ధరలు పతనం..

రాజ్‌మాతో పాటు ఇతర **వ్యవ**సాయ ఉత్పత్తులకు గిట్టు**బాటు** ధరలు కరువయ్యాయి.కిలో **రాజ్‌మా** గింజలకు మైదాన ప్రాంత **మార్కెట్‌లో** రూ.120 నుంచి రూ.150 ధర **పలుకుతుండ**గా,ఏజెన్సీలో రైతుల నుంచి **వ్యాపారులు కిలో** రూ.70నుంచి రూ.80కు కొనుగోలు చేస్తున్నారు. **గిరిజన ఉత్పత్తులకు గిట్టుబాటు** ధర కల్పించాల్సిన జీసీసీ **కూడా రాజ్**మాను కిలో రూ.80 చొప్పున కొనుగోలు చేస్తోంది. రాజ్‌మాను రూ.100 **ధరతో జీసీసీ** కొనుగోలు చేస్తుందని **రైతులు ఆశిం**చినా ఫలితం లేక**పోయింది.** చిరుధాన్యాలైన కొర్రలు,**సామ**లు,రాగులకు **జాతీయ** స్థాయిలో డిమాండ్ **ఉన్న**ప్పటికీ వాటినీ సంత**ల్లో** కిలో **రూ.30**లోపే **కొనుగోలు** చేస్తున్నారు.**నూనెగింజల పంట వలిసెల దిగుబ**డులు తగ్గాయి. రూ.100నుంచి రూ.120 ధరతో వలిసె గింజల వ్యాపారం జరుగుతుందని గిరిజన **రైతు**లు ఆశప**డ్డారు.**ప్రస్తుతం **సంతల్లో** వ్యాపా**రులు కిలో**కి రూ.85 **మించి ధర** చెల్లించకపోవ**డంతో ఉసూరుమం**టున్నారు.

దిగుబడుల్లేవు..

జిల్లాలో 16,376 హెక్టార్లలో రాగులు సాగు చేస్తున్నారు. ఎకరానికి 800 కిలోల దిగుబడి రావాలి, ఈ ఏడాది 500 కిలోలలోపే వచ్చింది. కొర్రలు 129 హెక్టార్లలో సాగు చేస్తున్నారు. ఎకరాకు వేయి కిలోల వరకు దిగుబడి రావలసి ఉండగా ఈ ఏడాది 500 కిలోల లోపు వచ్చింది. సామలు 3,019 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఎకరాకి వేయి కిలోల **వరకూ దిగుబడి** రావాలి అయితే కేవలం 500 **కిలోలు మాత్ర**మే వచ్చింది. రాజ్‌మా 9,500 **హెక్టార్లలో** సాగు చేశారు. బాగా పండితే **ఎకరానికి** 300 కిలోల దిగుబడి రావాలి **ఈ** ఏడాది వంద కిలోల లోపే వస్తోం**ది.** వలిసెలు 3,991 హెక్టార్లలో పం**డి**స్తుండగా ఎకరాకి 250 కిలోల దిగుబడి రావాలి ఈ ఏడాది వంద **లో**పే ఉంది. కొన్ని ప్రాంతాల్లో **వీ**టి దిగుబడి మరింత తగ్గింది. **ది**గుబడి లేక, ధర లభించక **ఆ**దాయం పూర్తిగా పడిపోవడంతో **రైతు**లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వలిసెలకు గిట్టుబాటు ధర కరువు



ఈ ఏడాది వలిసెల పంట దిగుబడి బాగా తగ్గింది.అర ఎకరంలో పంట సాగు చేశాను.కేవలం 50 కిలోల దిగుబడి మాత్రమే వచ్చింది. హుకుంపేట సంతలో కిలో రూ.80కు అమ్ముకున్నాను.జీసీసీ కొనుగోలు చేసి ఉంటే మంచి ధర లభించేంది. వ్యాపారులు తక్కువ ధరలతో కొనడంతో నష్టపోయాను.

– గెమ్మెలి పలుసు, గిరిజన రైతు, గడి కించుమండ

రాజ్‌మా

కొనుగోలు ధర : కిలో రూ.70 నుంచి రూ.80

అమ్మకం ధర (మైదాన ప్రాంతంలో): రూ.120 నుంచి రూ.150

సామలు

కొనుగోలు ధర : కిలో రూ.30

అమ్మకం ధర (మైదాన ప్రాంతంలో) కిలో రూ.80

కొర్రలు

కొనుగోలు ధర: కిలో రూ.30

అమ్మకం ధర (మైదాన ప్రాంతంలో) : రూ.80

రాగులు

కొనుగోలు ధర: కిలో 30

అమ్మకం ధర (మైదాన ప్రాంతంలో) : రూ.50

వలిసెలు

కొనుగోలు ధర: రూ.85

అమ్మకం ధర (మైదానంలో) : రూ.150

రాజ్‌మా రైతుకు మరింత అన్యాయం



రాజ్‌మా దిగుబడి తగ్గినప్పటికీ వ్యాపారులు ధరలు పెంచకపోవడం అన్యాయం. జీసీసీ కూడా రూ.80, దరతో కొనుగోలు చేయడం దారుణం.పంట తక్కువగా ఉన్న సమయంలో ధర పెరుగుతుందని ఆశపడ్డాం.కానీ వ్యాపారులంతా సిండికేట్‌గా మారి ధరలు తగ్గించేశారు. మైదాన ప్రాంతాల్లో కిలో రూ.150కి విక్రయిస్తున్నారు. మాకు మాత్రం కేవలం రూ.80 చెల్లిస్తున్నారు.

– కొర్రా సోమన్న, గిరిజన రైతు, కామయ్యపేట



19న పాడేరులో మోదకొండమ్మతల్లి తీర్థం

- ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు
- ఆలయ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు

సాక్షి,పాడేరు: ఉత్తరాంధ్ర భక్తుల ఆరాధ్యదైవం పాడేరులోని మోదకొండమ్మతల్లి తీర్థమహోత్సవాన్ని ఈనెల 19వ తేదీ ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ అధ్యక్షుడు,పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా ఒకరోజు నిర్వహించే తీర్థానికి సంబంధించి సోమవారం ఆలయంలో ఎమ్మెల్యే అధ్యక్షతన గ్రామపెద్దలు,ఆలయ కమిటీ ప్రతినిధులు సమావేశమయ్యారు. ముందుగా మోదమ్మకు ఎమ్మెల్యే తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తీర్థం నిర్వహణకు తేదీని ఖరారు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏడాది భక్తుల సహకారంతో ఆలయ కమిటీ మోదకొండమ్మతల్లి తీర్థాన్ని ఘనంగా నిర్వహిస్తోందని చెప్పారు. ఈ ఏడాది కూడా అన్ని వర్గాల భక్తులు భాగస్వామ్యమై విజయవంతం చేయాలన్నారు.అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. మోదమ్మ ఉత్సవ విగ్రహ ఊరేగింపును వైభవంగా జరుపుతామని చెప్పారు. ఈ ఉత్సవానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా మైదాన ప్రాంత భక్తులు కూడా అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ, ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయ ధర్మకర్త కొట్టగుళ్లి సింహాచలంనాయుడు, గ్రామపెద్దలు గంగన్నపడాల్, పలాసి కృష్ణారావు, స్థలదాత లకే ఈశ్వరమ్మ,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబునాయుడు,సభ్యులు లకే రత్నాబాయి,డి.పి.రాంబాబు,చల్లా రామకృష్ణ,రమణ,కూడా సురేష్‌కుమార్,వర్తక సంఘం నేతలు ఉడా త్రినాథ్,మూర్తి తదితరులు పాల్గొన్నారు.



మోదకొండమ్మతల్లికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు, కమిటీ ప్రతినిధులు

8 ఎకరాల్లో గంజాయి తోటల దహనం

పాడేరు : జిల్లాలో పెదబయలు మండలంలోని మారుమూల పాతపాడు గ్రామంలో ఎనిమిది ఎకరాల్లో సాగవుతున్న గంజాయి తోటలను డ్రోన్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ ఉపయోగించి గుర్తించారు. ఈ తోటలను సోమవారం ఐజీ ఆకే రవికృష్ణ, ఈగల్ ఎస్పీ నాగేష్‌బాబు, ఎస్పీ అమిత్‌బర్దర్ సమక్షంలో అటవీ, రెవెన్యూ శాఖ అధికారుల సాయంతో దహనం చేశారు. అనంతరం పాతపాడు గ్రామస్తులతో అధికారులు సమావేశమయ్యారు. గంజాయి సాగు, రవాణా వల్ల గ్రామానికి, సమాజానికి కలిగే నష్టాలను వివరించారు. ఇకపై తాము గంజాయి సాగు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటామని స్థానిక గిరిజనుల చేత ప్రతిజ్ఞ చేయించారు. గంజాయి సాగును పూర్తిగా మానుకోవాలని, ప్రత్యామ్నాయ పంటలైన రాజ్‌మా, చిరుధాన్యాలు వంటి వాణిజ్య పంటలతో పాటు పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సాహం అందించేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందన్నారు. ఈ దాడుల్లో పాడేరు, జి.మాడుగుల, పెదబయలు మండలాల సీఐలు, ఎస్ఐలు, అటవీ, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్, పక్కన ఐజీ రవికృష్ణ, ఎస్పీ అమిత్‌బర్దర్, ఈగల్ ఎస్పీ నాగేష్‌బాబు

రెండు వేల ఎకరాల్లో డ్రోన్లతో సర్వే : ఐజీ రవికృష్ణ

స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ఐజీ రవికృష్ణ విలేకరులతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే రెండు వేల ఎకరాల్లో డ్రోన్లతో సర్వే చేసినట్టు చెప్పారు.గంజాయి, ఇతర డ్రగ్స్ సమాచారం తెలిస్తే 1972 నంబర్‌కు ఫోన్ చేసి, సమాచారమిచ్చి పోలీస్ శాఖకు సహకారం అందించాలని కోరారు. ఈగల్ ఎస్పీ నాగేష్‌బాబు, ఎస్పీ అమిత్ బర్దర్, డీఎస్పీ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి నిర్మూలనకు సమష్టి కృషి : కలెక్టర్

జిల్లాలో గంజాయి సాగును సమూలంగా నిర్మూలించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అన్ని ప్రభుత్వ శాఖలు సమష్టిగా పని చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ దినేష్‌కుమార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఐజీ రవికృష్ణ, ఎస్పీ అమిత్‌బర్దర్, ఈగల్ ఎస్పీ నాగేష్‌బాబుతో కలిసి గంజాయి నిర్మూలనపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి సాగును శాశ్వతంగా విడిచిపెట్టిన రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, తోటల సాగుకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో బ్రహ్మాజీరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నందు, టీడబ్ల్యూ డీడీ రజనీ, డ్వామా పీడీ విద్యసాగర్, డీపీవో లవరాజు తదితరులు పాల్గొన్నారు.



గంజాయి మొక్కలను దహనం చేస్తున్న ఐజీ రవికృష్ణ,ఎస్పీ అమిత్‌బర్దర్, ఈగల్ ఎస్పీ నాగేష్‌బాబు

వణుకుతున్న జిల్లా



పాడేరులో చలిమంటలు కాగుతున్న యువకులు

సాక్షి,పాడేరు/చింతపల్లి: జిల్లాలో చలితీవ్రత అధికమైంది.చలిగాలులు విజృంభిస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు కనిష్ట ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి.పాడేరు మండలం మినుములూరు కేంద్ర కాఫీబోర్డులో 8 డిగ్రీలు,పెదబయలులో 9.3, జి.మాడుగులలో 9.5, అనంతగిరిలో 10.3, హుకుంపేటలో 10.6,ముంచంగిపుట్టులో 10.8, జీకే వీధిలో 11.6,అరకులోయ కేంద్ర కాఫీబోర్డులో 11.8,చింతపల్లిలో 13.4, కొయ్యూరులో 15.6 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు సోమవారం నమోదైనట్టు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడీఆర్, వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. పొగమంచు దట్టంగా కురుస్తుండడంతో పాడేరులో ఉదయం 11గంటలు దాటిన తరువాత సూర్యోదయం అయింది. పొగమంచుతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు.చలితీవ్రతతో ప్రజలు,పర్యాటకులు చలిమంటలను ఆశ్రయిస్తున్నారు.



పాడేరులో లైట్లు వేసుకుని వెళుతున్న వాహనం



చింతపల్లి మండలం రాజుపాకలు సమీపంలో కురుస్తున్న మంచు

దివ్యాంగ పింఛనర్లకు వైద్య పరీక్షలు



గున్నమ్మను పరీక్షిస్తున్న వైద్యులు

అనంతగిరి(అరకులోయటౌన్): ఎన్టీఆర్ భరోసా పథకంలో భాగంగా పింఛన్లు పొందుతున్న దివ్యాంగులకు సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతగిరి, ఎగువశోభ, కొత్తూరు సచివాలయాల పరిధిలో మంచానికే పరిమితమైన దివ్యాంగ పింఛన్‌దారుల ఇళ్లకు వెళ్లి కేజీహెచ్ వైద్యులు సింహాచలం నాయుడు, విజయ్‌కుమార్, పాడేరు డీసీహెచ్ కృష్ణారావు, అనంతగిరి పీహెచ్‌సీ వైద్యాధికారి జ్ఞానేశ్వరి పరీక్షించారు. కొత్తూరుకు చెందిన గుద్దేల గంగులు, అనంతగిరికి చెందిన కమిడి మల్లేశ్వరరావు, కిల్లో గున్నమ్మ, ఎగువశోభకు చెందిన కె. ప్రవీణ్‌కుమార్‌లకు వైద్య పరీక్షలు జరిపి, వారి సదరం సర్టిఫికెట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కార్యదర్శి దేవ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా తోంకోట అమ్మవారి జాతర




తోంకోట అమ్మవారు , ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి వెళ్తున్న భక్తులు

హుకుంపేట: హుకుంపేట–అనంతగిరి మండలాల సరిహద్దులో ప్రాంతంలో ఉన్న తోంకొట అమ్మవారి జాతర మహోత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఆదివారం సాయంత్రం గిరిజన సంప్రదాయ నృత్యాలతో ప్రారంభమైన ఈ జాతర సోమవారం సాయంత్రం ముగిసింది. ఏజేన్సీలో మొట్టమొదటగా ప్రారంభమైయ్యే ఈ జాతరలో స్థానికులు, గిరిజన ప్రాంతం నలుమూల నుంచే కాకుండా మైదాన ప్రాంతం, ఒడిశా సరిహద్దు నుంచి భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఏడాదికి ఒక్కసారి తెరవబడే పంచపాండవుల ఆలయంతో పాటు కొండపై వెలసి ఉన్న తోంకోట అమ్మవారికి భక్తులు నైవేద్యం సమర్పించి, హోమాలు, పూజలు నిర్వహించారు. ఈ ప్రాంతం గిరిజన భక్తులతో కళకళలాడింది.

ఆరోగ్య శ్రీ సేవలకు బ్రేక్



ఆస్పత్రులకు బకాయిలు చెల్లించకపోవడంతో..

- కొత్త ఓపీ, ఈహెచ్ఎస్‌లు నిలుపుదల
- ప్రైవేటు ఆస్పత్రులకు బకాయిలు చెల్లించకపోవడమే కారణం

మహారాణిపేట: అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పేదలపై కత్తి కట్టింది. సంపద సృష్టించి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఎన్నికలకు ముందు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన చంద్రబాబు.. ఇప్పుడున్న సంక్షేమ పథకాలను ఎత్తేసే ప్రయత్నం చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో మద్యాన్ని ఏరులై పారించడం.. విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపి రాష్ట్ర ఖజానాను నింపుకుంటున్న కూటమి ప్రభుత్వం.. పేదలు, ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్యాలతో మాత్రం ఆటలాడుతోంది. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆలోచనతో 2007, ఏప్రిల్ 1న పురుడు పోసుకొని లక్షల మంది పేదల ఆరోగ్యాలను నిలబెడుతున్న ఆరోగ్య శ్రీ పథకంపైనే కాకుండా ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌పై కూడా నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా పేద ప్రజలకు అందుతున్న ఆరోగ్య శ్రీ సేవలతో పాటు ఉద్యోగ ఆరోగ్య పథకానికి కూడా సోమవారం కొంత వరకు బ్రేకు పడింది.

జిల్లాలో 70 ఆస్పత్రులు ఆరోగ్య శ్రీ నెటవర్క్ పరిధిలో ఉన్నాయి. ఆరోగ్య శ్రీ కార్డులు ఉన్న పేదలు ఈ ఆస్పత్రుల్లో ఉచితంగా చికిత్స పొందుతున్నారు. అయితే ఈ చికిత్సలకు సంబంధించి ప్రభుత్వం ఆయా ఆస్పత్రులకు సకాలంలో బిల్లులు చెల్లించలేదు. దీంతో సోమవారం నుంచి నెట్ వర్క్ ఆస్పత్రుల్లో ఆరోగ్య శ్రీలో పలు సేవలను నిలిపివేశారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ స్కీమ్‌లను సైతం అంగీకరించలేదు. సోమవారం కొత్తగా ఎలాంటి అవుట్ పేషెంట్ (ఓపీ)లను స్వీకరించలేదు. అలాగే ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్)లో ఉద్యోగులకు వైద్య సేవలను నిలిపివేశారు. బకాయిల విషయంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి హామీ రాకపోవడంతో ప్రస్తుతానికి ఈ రెండు సేవలను నెట్‌వర్క్ ఆస్పత్రులు నిలుపుదల చేశారు. దీంతో కార్పొరేట్ ఆస్పత్రుల్లో పేదలకు, ఉద్యోగులకు వైద్యం అందకుండా పోయింది. ప్రభుత్వం నుంచి బిల్లులు వస్తేనే గానీ ప్రైవేటు ఆస్పత్రులు వైద్యం అందించడానికి సిద్ధంగా లేనట్లు తెలుస్తోంది. పేదలు, ప్రభుత్వ ఉద్యోగాలకు కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం.. ఏడు నెలల్లోనే విశ్వరూపాన్ని చూపిస్తోంది. నిత్యావసరాలు, విద్యుత్ చార్జీలు, మద్యం, రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వ ఖజానాను నింపుకోవడంపై దృష్టి పెట్టిన కూటమి ప్రభుత్వం.. ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించే విషయంపై శ్రద్ధ పెట్టడం లేదనడానికి ఇదే నిదర్శనం.

ఉపాధి హామీ పథకం ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పీవో, సబ్ కలెక్టర్‌లు

రంపచోడవరం: ఉపాధి హామీ పథకం ఉద్యోగుల నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని రంపచోడవరం ఐటీడీఏ పీవో సింహాచలం, సబ్ కలెక్టర్ కల్పశ్రీ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి పనులు సత్వరం పూర్తి చేయాలన్నారు.
కొత్త జాబ్ కార్డులు మంజూరు చేసి, పనులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీడీ జి.శ్రీనివాసరావు, పీఏవో రాంబాబు, ఏపీవో సురేష్‌కుమార్, సత్యనారాయణ,సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు సహకరించాలి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎఫ్ఆర్‌వో కరుణాకర్

కూనవరం: అడవుల్లో అగ్నిప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించాలని అటవీశాఖ స్థానిక రేంజ్ అధికారి ఎం.కరుణాకర్ కోరారు. మండల పరిధిలోని జగ్గవరంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులు దగ్ధమవడం వల్ల పర్యావరణానికి, జీవజాతులకు నష్టం జరుగుతుందని చెప్పారు. భూమి నాణ్యత దెబ్బతింటుందని, దీంతో వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. అడవికి నిప్పు, జీవ జాతులకు ముప్పు, అడవికి నిప్పు పెట్టొద్దు, భూ జలమట్టం తగ్గించొద్దు, అడవికి నిప్పు, పుడమికి ముప్పు వంటి నినాదాలు చేయించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్‌వోలు అనిల్ కుమార్, సాయి వెంకట రమణ, ఎఫ్‌బీవోలు జంపన్నరాజు, నాగలక్ష్మి, కాంతారావు, శివుడు తదితరులు పాల్గొన్నారు.

బాలిక అత్యాచార ఘటనపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం



మాట్లాడుతున్న లవిద్యార్థి, మహిళ సంఘాల నాయకులు

పాడేరు రూరల్: మైనర్ బాలిక అత్యాచార ఘటనపై ఉన్నతాధికారులు నోరు మెదపకపోవడంలో అంతర్యం ఏమిటని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షు కృష్ణ, మహిళ సంఘం నాయకురాలు కంబిడి లలిత కుమారి ప్రశ్నించారు. వారు సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జి.మాడుగుల గాంధీనగర్ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిపై జరిగిన అత్యాచార ఘటనపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల వసతి గృహం నిర్వాహకులు, హెచ్ఎం, వార్డెన్, కొంతమంది ఉపాధ్యాయుల సిబ్బందిoooooపై చర్యలు తీసుకోవడంలో అధికారులు మౌనం దాల్చడం వెనుక అధికార పార్టీ నాయకుల ఒత్తిడే కారణమన్నారు. విద్యార్థినిపై ఇంతటి ఘోరం జరిగినా అధికారులు, కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తిన్నట్టుగా వ్యవహరిస్తుండటం దారుణమన్నారు. తక్షణమే బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, విద్యార్థిని అత్యాచార ఘటనకు కారుకులైన పాఠశాల నిర్వాహకులను సస్పెండ్ చేయాలని డిమాండ్‌చేశారు. లేని పక్షంలో న్యాయం జరిగేంత వరకు ఐటీడీఏ ఎదురుగా నిరాహార దీక్ష చేపడతమన్నారు. నాయకులు శ్రీలత, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

ఏకసభ్య కమిషన్ తీరుపై ధ్వజం



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరావు

రంపచోడవరం: ఎస్సీ వర్గీకరణపై రాజీవ్‌రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ తన పద్ధతి మార్చుకోకపోతే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు పెట్టి హైకోర్టు, సుప్రీంకోర్టులకు లాగుతామని మాలమహాసభ జాతీయ అధ్యక్షుడు మల్లెల వెంకటరావు అన్నారు. రంపచోడవరంలో సోమవారం మాల ఉద్యోగుల సంఘం నాయకుడు మాదే రామచంద్రరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లెల వెంకట్రావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రాజీవ్ రంజాన్ మిశ్రా ఏక సభ్య కమీషన్ రాష్ట్ర పర్యటనలో ఎక్కువగా మాదిగ వాడల్లోనే పర్యటిస్తూ రాష్ట్ర ప్రభుత్వంతో కుమ్మకై మాలలకు అన్యాయం చేసేలా పర్యటనలు ఉన్నాయని ఆరోపించారు. మాలల జానాభాను తక్కువ చేసి చూపించడానికి హిందూ మాలలుగా ఉన్న వారిని క్రిస్టియస్ మాలలుగా తప్పుడు తడకలతో కూడిన సోషల్ ఆడిట్‌పై ఫిర్యాదు చేస్తున్నా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కమీషన్ రాష్ట్ర ప్రభుత్వంతో కుమ్మకై మాలలకు అన్యాయం చేసేలా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిచారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా మార్చి 23న గుంటూరులో జరిగే మాలల ధర్మ యుద్ధం మహాసభను ఏజెన్సీ ప్రాంతంలోని మాలలు అధికంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చప్పిడి వెంగళరావు, అంబేడ్కర్ ఆశయ సమాజ్ జాతీయ అధ్యక్షుడు దండేల కృష్ణ, మాల మహాసభ రాష్ట్ర కార్యదర్శి కొమ్మాలపాటి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఏపీఈఆర్సీ ప్రజాభిప్రాయ సేకరణ

విశాఖ సిటీ: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి(ఏపీఈఆర్సీ) ఆధ్వర్యంలో 2025–26 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ మంగళ, బుధవారాల్లో విజయవాడలోని 'ఏ' కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతుందని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీఈఆర్సీ ఇన్‌చార్జ్ చైర్మన్ ఠాకూర్ రామసింగ్, పీవీఆర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ సంస్థల ప్రతిపాదనలకు సంబంధించిన సూచనలు, అభ్యంతరాలు, అభిప్రాయాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్వీకరిస్తారని పేర్కొన్నారు. విజయవాడ కేంద్రంగా వర్చువల్ పద్ధతిలో జరిగే ఈ ప్రజాభిప్రాయ సేకరణలో ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని ప్రజలు పాల్గొనేందుకు అవసరమైన ఏర్పాట్లను సంస్థ ఇప్పటికే పూర్తి చేసిందన్నారు. ఆసక్తి గలవారు తమ సమీప విద్యుత్ పర్యవేక్షణ ఇంజనీరు (ఎస్ఈ), ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఈఈ) కార్యాలయాల్లో సంప్రదించి ఏపీఈఆర్సీ అనుమతితో పాల్గొనవచ్చని సూచించారు. ఈ కార్యక్రమాన్ని http://eiveeventr.com/apercpubichearinf వెబ్‌లింక్ ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించవచ్చు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి

రంపచోడవరం: రంపచోడవరం సమీపంలోని సీతపల్లి ఆర్అండ్ఆర్ కాలనీ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బాపట్ల జిల్లా జోన్నగడ్డపాలెం ప్రాంతానికి చెందిన కాటూరు రాజేష్ (38)అనేక వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటనపై సీఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏజెన్సీ ప్రాంతాన్ని చూసేందుకు భార్యతో కలిసి బైక్‌పై వచ్చాడు. భద్రాచలం నుంచి ఆదివారం మారేడుమిల్లి వచ్చి అక్కడ బస చేశారు. సోమవారం ఉదయం మారేడుమిల్లి నుంచి బయలుదేరి రంపచోడవరం మీదుగా రాజమహేంద్రవరం వెళ్లి అక్కడ నుంచి సొంత గ్రామం వెళ్లేందుకు ప్రయాణమయ్యారు. ఈ ప్రయాణంలో రంపచోడవరం సీతపల్లి ఆర్అండ్ఆర్ కాలనీ మలుపు వద్ద ఎదురుగా వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టడంతో రాజేష్ అక్కడిక్కడే మృతి చెందాడు. కళ్లెదుటే భర్త మృతి చెందడంతో భార్య విలపిస్తున్న తీరు స్థానికులను కలచవేసింది. విషయం తెలుసుకున్న ఆయన హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకున్నారు. ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ రవికుమార్ తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 50 అర్జీలు



అర్జీలు స్వీకరిస్తున్న పీవో సింహాచలం, సబ్ కలెక్టర్ కల్పశ్రీ



రోడ్డు కోసం పీవో సింహాచలంనకు వినతిపత్రం అందజేస్తున్న గిరిజనులు

రంపచోడవరం: ఐటీడీఏలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీల్లో కొన్నింటిని తక్షణమే పరిష్కారించి, మరికొన్నింటిని సంబంధింత అధికారులకు పరిష్కరించేందుకు పంపడం జరిగినట్టు రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం తెలిపారు. ఐటీడీఏ సమావేశపు హాలులో సోమవారం ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కల్పశ్రీతో కలిసి గిరిజనుల నుంచి ఆర్జీలు స్వీకరించారు. ఈ వారం సుమారు 50 ఆర్జీలు వచ్చినట్లు పీవో తెలిపారు. పోలవరం ముంపులో భాగంగా దామనపల్లిలోని గిరిజనేతరులకు గోకవరంలో గృహాలు నిర్మించాలని కృపావరం, సూర్యచంద్రరావు తదితరులు కోరారు. కాకవాడ గ్రామానికి చెందిన గిరిజన మహిళాలు పచ్చళ్లు తయారీ చేసి మార్కెట్‌కు రూ. 10లక్షలు ట్రికార్ ద్వారా మంజూరు చేయాలని ఝూన్సీరాణి, భారతి తదితరులు కోరారు. మారేడుమిల్లి మండలం తుర్రురు ,రామన్నవలస గ్రామాలకు సుమారు ఏడు కిలోమీటర్ల మేర తారు రోడ్డు నిర్మాణం చేయాలని గిరిజనులు ఆర్జీ అందజేశారు. డీడీ ఎ.విజయశాంతి, ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు, తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీఓ శ్రీనివాసదొర, సీడీపీవో, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రూ. కోటితో పద్మాపురం సుందరీకరణ పనులు

- ఐటీడీఏ పీవో అభిషేక్



విలేకరులతో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో అభిషేక్, పక్కన జేసీ అభిషేక్ గౌడ

అరకులోయటౌన్: ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయలోని పద్మాపురం ఉద్యానవనం సుందరీకరణ పనులను రూ.కోటి వ్యయంతో చేపట్టినట్టు పాడేరు ఐటీడీఏ పీవో వి.అభిషేక్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పర్యాటకులను ఆకట్టుకునేందుకు పలు అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగానే అరకులోని గిరిజన మ్యూజియం, డుంబ్రిగుడ జలవిహారి, జి.మాడుగులలోని కొత్తపల్లి జలపాతం సుందరీకరణ పనులు పూర్తి చేసినట్టు చెప్పారు. ప్రస్తుతం పద్మాపురం ఉద్యానవనాన్ని అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. గార్డెన్‌లోపల రెండున్నర కిలో మీటర్లు, పద్మాపురం జంక్షన్ నుంచి పద్మాపురం ఉద్యానవనం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం తదితర పనులను నిర్వహించనున్నట్టు చెప్పారు.

అరకులోయలో చలి ఉత్సవాలు

అరకులోయలో ఈనెల 31, ఫిబ్రవరి 1, 2 వ తేదీల్లో అరకు చలి ఉత్సవాలు నిర్వహించాలని జిల్లా అధికారుల నిర్ణయాన్ని ప్రభుత్వానికి ప్రతిపాదించామని, అనుమతి వచ్చిన వెంటనే ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తామన్నారు. సమావేశంలో జేసీ అభిషేక్ గౌడ టూరిజం సెల్ మేనేజర్ మురళీ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాల్లో డిగ్రీ విద్యార్థుల ప్రతిభ



మొదటి స్థానం సాధించిన విద్యార్థులు

రంపచోడవరం: పాలకొల్లు ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు మిన్నంటాయి. కల్చరల్స్ విభాగంలో రంపచోడవరం డిగ్రీ కాలేజీ విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డా. కె వసుధ తెలిపారు. ఇటీవల పాడేరులో జరిగిన కల్చరల్ విభాగంలో కూడా జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించినట్లు తెలిపారు. ఈ సంధర్భంగా విద్యార్థులను ఆమె అభినందించారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు



గుత్తులపుట్టులో అర్జీలను పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్



కొత్త పాయిపల్లి గిరిజనులతో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

- కలెక్టర్ దినేష్‌కుమార్

పాడేరు : భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. మండలంలోని గుత్తులపుట్టులో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాదారు. ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అనంతరం ఆయన పెదబయలు మండలం పెదకోడాపల్లి పంచాయతీ కొత్త పాయిపల్లి గ్రామాన్ని సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న పీసా గ్రామ సభ ఎన్నికలను తీరును పరిశీలించారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్తులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. తాగునీటి సమస్య పరిష్కరించాలని గ్రామంలో డిగ్రీ ఆపై చదువులు చదువుకుని ఏ ఉపాధి లేక ఖాళీగా ఉన్న యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణయ్య, పీసా ఎన్నికల అధికారి, పశుసంవర్ధక శాఖ ఏడీ రాజా రవికుమార్, పోలింగ్ అధికారి చలపతిరావు, సర్పంచ్‌లు బట్టి చిట్టిబాబు, సాగెని బాబురావు పడాల్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సేవలు మరింత విస్తృతం

జి.మాడుగుల: జిల్లా వ్యాప్తంగా రెడ్ క్రాస్ సొసైటీ సేవలను మరింత విస్తృతం చేస్తున్నామని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ ఎస్.గంగరాజు తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు మండలంలో సోమవారం పర్యటించారు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయులు,అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సొసైటీ బృందానికి ఉద్యోగులు, ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. జూనియర్ కళాశాల విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాదకద్రవ్యాలు, బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. మండలంలో గాంధీనగరం ఆశ్రమ పాఠశాల, బందవీధి బాలికల ఆశ్రమోన్నత పాఠశాల, కేజీబీవీ తదితర పాఠశాలలను రెడ్ క్రాస్ బృందాలు సందర్శించాయి. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి పి.సూర్యారావు, జిల్లా కో ఆర్డినేటర్ పి.లోహితాష్, సభ్యులు పాల్గొన్నారు.

మరణంలోనూ కంటి వెలుగై..

- మరణించిన తండ్రి నేత్రాలను దానం చేసిన కుమారులు
- చింతలగ్రహారంలో ఆదర్శంగా నిలిచిన యువకులు



మరణించిన తండ్రి నేత్రదానానికి శ్రీనివాస్‌కు అంగీకారపత్రం అందిస్తున్న కుమారులు

పెందుర్తి: అనారోగ్యంతో మరణించిన తండ్రి నేత్రాలను దానం చేసి.. కుమారులు ఆదర్శంగా నిలిచారు. పెందుర్తి మండలం చింతలగ్రహారానికి చెందిన శెట్టి పైడికొండ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఉదయం మరణించాడు. ఈ క్రమంలో పైడికొండ కుమారులు సత్యప్రసాద్, సంతోష్‌కుమార్‌ల చిన్ననాటి స్నేహితుడు, సాయి హెల్పింగ్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు దాడి శ్రీనివాస్ అక్కడికి చేరుకుని వారిని ఓదార్చారు. పైడికొండ నేత్రాలను దానం చేస్తే మరో ఇద్దరికి చూపు వస్తుందని వారికి చెప్పారు. దీంతో వెంటనే స్పందించిన ప్రసాద్, సంతోష్‌లు తండ్రి నేత్రాలను దానం చేసేందుకు అంగీకరించారు. అక్కడికి చేరుకున్న ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి వైద్యులు డాక్టర్ వి.బాలామణి, డాక్టర్ డి.కనకమహాలక్ష్మిలు పైడికొండ నేత్రాలను సేకరించి ఆస్పత్రికి తరలించారు. నేత్రదానంపై శ్రీనివాస్ చొరవను, పైడికొండ కుమారుల సేవాభావాన్ని గ్రామస్తులు అభినందించారు.


ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



చింతపల్లి ఏరియా ఆసుపత్రిని సందర్శించిన వైద్యులు

చింతపల్లి: గర్భిణుల్లో రోగ నిరోధక శక్తి , వ్యాధి లక్షణాలను గుర్తించేందుకు సర్వైలెన్స్ వైద్య బృందం చింతపల్లి ఏరియా ఆస్పత్రిని సోమవారం సందర్శించారు. ఆస్పత్రిలోని గర్భిణులకు హెచ్ఐవి, హైపటైటీస్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం ఆస్పత్రిలో ఐసీటీసీ ల్యాబ్‌ను పరిశీలించారు. రీజనల్ ఆఫీసర్ డాక్టర్ జెవి ప్రీతం, ఏఎస్ఆర్ జిల్లా క్లస్టర్ సీపీఎం రామచంద్రరావు, ఐసీటీసీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇందిరా ప్రియాంక, కౌన్సిలర్ మధుబాబు, ఎల్‌టి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

మహిళా కానిస్టేబుల్ పరీక్షలకు 342 మంది హాజరు



పరుగు పోటీలో అభ్యర్థులు

ఆరిలోవ: ఉమ్మడి విశాఖ జిల్లా కానిస్టేబుళ్ల నియామక పరీక్షల్లో భాగంగా కైలాసగిరి ఆర్మ్‌డ్ రిజర్వ్‌డ్ పోలీస్ మైదానంలో జరుగుతున్న శరీర దారుఢ్య పరీక్షలకు సోమవారం 342 మంది మహిళా అభ్యర్థులు హాజరయ్యారు. 376 మంది గైర్హాజరయ్యారు. తదుపరి పరీక్షకు 220 మంది అర్హత సాధించినట్లు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.

శారీరక దారుఢ్య పరీక్షలు వాయిదా

కానిస్టేబుల్ అభ్యర్థులకు ఈనెల 8వ తేదీన నిర్వహించాల్సిన శారీరక దారుఢ్య పరీక్షలు ఈనెల 11వ తేదీకి వాయిదా పడినట్లు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.

జిల్లా ఆస్పత్రి సిబ్బందికి ప్రోత్సాహకాల పంపిణీ

- రూ.10 లక్షల చెక్కు అందజేసిన కలెక్టర్ దినేష్‌కుమార్



ఆస్పత్రికి ఆరోగ్య శ్రీ ప్రోత్సాహక చెక్కును అందజేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

పాడేరు : స్థానిక ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సిబ్బందికి తొలిసారిగా ఆరోగ్య శ్రీ ప్రోత్సాహకాలు పంపిణీ చేశారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న సంబంధిత వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, పారా మెడికల్ సిబ్బంది, ఆయాలు, తోటీలకు ఈ ప్రోత్సాహకాలు మంజూరయ్యాయి. సోమవారం జరిగిన కార్యక్రమంలో రూ.10లక్షల చెక్కును కలెక్టర్ దినేష్‌కుమార్ చేతుల మీదుగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విశ్వమిత్ర, పలువురు స్టాఫ్ నర్సులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ విభాగాన్ని ఏపీవీవీపీ నుంచి వైద్య విద్యకు మార్చిన తర్వాత ఈ ఏడాది జమ అయిన రూ.10లక్షలను ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్స పొందిన రోగులకు వైద్య చికిత్సలు అందించిన ఆస్పత్రిలోని ప్రతి ఉద్యోగికి వారి కేడర్ల ప్రకారం పంపిణీ చేయాలన్నారు. ఇకపై కూడా ప్రతి ఏటా ఆరోగ్య శ్రీ ప్రోత్సాహకాలు సంబంధిత వైద్య సిబ్బందికి అందేలా ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు.

డ్రోన్ల వినియోగంపై నిషేధం

విశాఖ సిటీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విశాఖ పర్యటన సందర్భంగా ఈ నెల 7, 8 తేదీల్లో ఆయా ప్రాంతాల్లో డ్రోన్ల వినియోగాన్ని నిషేధించారు. ఈ మేరకు నగర పోలీసులు డ్రోన్ కెమెరాల యజమానులకు నోటీసులు జారీ చేశారు. మంగళ, బుధవారాల్లో ప్రధాని సభ జరిగే ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానం వద్దే కాకుండా ఆయన పర్యటించే పరిసర ప్రాంతాలకు 5 కిలోమీటర్ల పరిధిలో డ్రోన్ కెమెరాలను ఎటువంటి పరిస్థితుల్లో కూడా వినియోగించరాదని స్పష్టం చేశారు.